# తెలంగాణ ప్రభుత్వం

## కలెక్టర్ కార్యాలయము, ఆదిలాబాద్ జిల్లా

## వికలాంగుల బ్యాక్‌లాగ్ ఉద్యోగాల ప్రకటన

రిఫరెన్స్ నెం. A1/79/2020 తేది:10-11-2020.

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని వివిధ శాఖలలో వికలాంగులకు రిజర్వు చేయబడిన వివిధ ఉద్యోగాల నియామకపు ప్రకటన 2020.**

వికలాంగుల బ్యాక్‌లాగ్ గ్రూప్-IV మరియు గ్రూప్-IV కాని ఉద్యోగాల పరిమిత నియామకపు కొరకు దిగువ అనుబంధంలో ఇవ్వబడిన నిర్ణీత ప్రొఫార్మాలో ఈ ప్రకటన వెలువడిన తేది నుండి 15 రోజుల లోగా అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. దరఖాస్తులను జిల్లా కలెక్టర్ కార్యాలయము, ఆదిలాబాద్‌లో దాఖలు చేయవలెను.

1. తేది: 01-07-2020 నాటికి అభ్యర్థి కనీస వయస్సు 18 సం॥లు నిండి ఉండాలి. అలాగే గరిష్ట వయస్సు 44 సం॥లు దాటి ఉండరాదు.
2. G.O.Ms.No.31 Women Development Child Welfare (DW) Department, తేది: 01-12-2009 ప్రకారం ఏర్పాటు చేయబడిన జిల్లా మెడికల్ బోర్డు/సదరం క్యాంపులో జారీ చేయబడి కనీసం 40% వైకల్యముతో ధృవీకరణ ప్రతం దరఖాస్తుతో పాటు జతపరచాలి. బధిరులకు పై ఉత్తర్వుల మేరకు ఉద్యోగ రిజర్వేషన్‌కు సూచించిన కనీస 51% అంగవైకల్య అర్హత కలిగి ఉండాలి. అభ్యర్థులకు మెరిట్ సమానంగా వచ్చినచో అధిక అంగవైకల్యముకల అభ్యర్థులకు ఎంపికలో ప్రాధాన్యత కల్పించబడును.
3. అభ్యర్థులు తాము దరఖాస్తుతోపాటు విద్యార్హతలు/పుట్టిన తేది/టెక్నికల్/ఇతర అర్హతలు తెలుపు ధృవపత్రముల ప్రతులను మరియు ఎంప్లాయ్‌మెంట్ కార్డు జిరాక్స్ ప్రతిని తప్పక జతపరచాలి. దరఖాస్తులో దరఖాస్తు దారుని ఫోన్ నెంబర్ తప్పక సూచించవలెను.
4. దరఖాస్తుతో జతపరిచే ధృవ ప్రతులను గెజిటెడ్ అధికారిచే అటెస్టేషన్ చేయించాలి లేని జిరాక్స్ కాపీలు అంగీకరించబడవు.
5. దరఖాస్తుతో పాటు ఇటీవలి రెండు పాస్‌పోర్టు సైజు ఫోటోగ్రాఫ్‌లను జతపరచాలి. ఫోటోగ్రాఫ్ పైన ముందు భాగంలో ఇంకు పెన్‌తో అభ్యర్థి సంతకం చేయాలి. ఒకటి దరఖాస్తుకు అతికించాలి మరొకటి పిన్ చేయాలి.
6. 4 నుండి 10వ తరగతి వరకు స్టడి సర్టిఫికేట్ జతచేయాలి. పాఠశాలలో చదవని పక్షంలో ఆ కాలానికి సంబంధించి తత్సంబంద తహసిల్దారుచే పొందిన నివాస ధృవీకరణ పత్రము జతచేయాలి.
7. ప్రకటనలో పేర్కొనిన ఉద్యోగములకు సూచించిన విద్యార్హతలకు సంబంధించిన 5వ తరగతి స్టడి సర్టిఫికేట్ మరియు ఉత్తీర్ణత మార్కుల జాబితాను (మెమో) తప్పక జతపరచవలెను జత చేయని పక్షములో దరఖాస్తును తిరస్కరించబడును. ఆపై చదవిన విద్యార్హత ధృవపత్రాలు కూడ జతచేయవలెను.
8. ఇది వరకే ప్రభుత్వ ఉద్యోగులైన అభ్యర్థులు ఈ ప్రకటననుసరించి దరఖాస్తు చేసుకొనదలిచినచో వారి పై అధికారి యొక్క అనుమతి పత్రముతో మాత్రమే దరఖాస్తు చేసుకొనవలెను. లేని యెడల దరఖాస్తు తిరస్కరించబడును.
9. ఏ కేటాగిరికి కేటాయించిన పోస్టులకు ఆ కేటాగిరికి చెందిన అంగవైకల్యము కల అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేయవలెను. ఉదా.. అంధులకు కేటాయించిన పోస్టులు వారు మాత్రమే దరఖాస్తు చేయవలెను. ఇతర అంగవైకల్యము కలవారు దరఖాస్తు చేయరాదు. చేసిన యెడల దరఖాస్తు తిరస్కరించబడును.

**పైన పేర్కొన్న ధృవపత్రాలు జతచేయని యెడల దరఖాస్తులు తిరస్కరించబడును.**

10. అభ్యర్థులు తమ అర్హతలను బట్టి ప్రతి ఉద్యోగమునకు విడివిడిగా దరఖాస్తు చేయవలసి ఉంటుంది. లేనిచో అభ్యర్థి మొదట సూచించిన ఉద్యోగమునకు మాత్రమే అట్టి దరఖాస్తును పరిశీలించబడుతుంది.
11. ఏ కారణము తెలపకుండానే పోస్టుల భర్తీ ప్రక్రియను నిలిపుదల చేయుటకు లేదా రద్దు చేయుటకు సర్వ అధికారములు జిల్లా కలెక్టర్ గారికి కలవు.
12. అసంపూర్తి దరఖాస్తులు తిరస్కరించబడును. అట్టి దరఖాస్తులపై ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలు జరపబడవు.
13. అభ్యర్థి చిరునామాలో మార్పు ఉన్నగాని లేదా తపాల శాఖ వారి ఆలస్యమునకుగాని శాఖాపరంగా ఎటువంటి భాద్యత వహించబడదు.
14. పూర్తిచేసిన దరఖాస్తులు సీల్డ్ కవర్‌లో ఉంచి ఏ ఉద్యోగానికి దరఖాస్తు చేస్తున్నారో కవర్‌పై స్పష్టంగా వ్రాసి జిల్లా కలెక్టర్, ఆదిలాబాద్ గారి పేరున రిజిష్టర్ పోస్టు ద్వారా లేదా నేరుగా గాని నిర్ణీత తేదీలోగా సమర్పించవలెను. నిర్ణీత తేది తర్వాత చేరిన దరఖాస్తులు స్వీకరించబడవు.
15. పోస్టుల ఖాళీల వివరములు ఈ దిగువ ఇవ్వబడినవి. పరిస్థితులను బట్టి తెలియజేసిన ఖాళీల సంఖ్య పెరగవచ్చు లేదా తగ్గవచ్చును.

త్రిప్పిచూడుము....

గ్రూప్-IV ఉద్యోగ ఖాళీల వివరాలు-(ఎ (1):)

| క్రమ సంఖ్య | ఉద్యోగము పేరు | ఖాళీల సంఖ్య | కేటగిరి | | | అర్హతలు |
|---|---|---|---|---|---|---|
| | | | అంధులు | బధిరులు | శారీరక వికలాంగులు | |
| 1 | జూనియర్ అసిస్టెంట్ | 3 | 2(స్త్రీ)& 1 (జ) | -- | -- | ఏదేని గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయము నుండి డిగ్రీ ఉత్తీర్ణత మరియు కంప్యూటర్ పరిజ్ఞానము యం.యస్. ఆఫీస్ కల్గి ఉండాలి |
| 2 | టైపిస్ట్ | 1 | -- | 1 (జ) | -- | ఏదేని గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయము నుండి డిగ్రీ ఉత్తీర్ణత, తెలుగు టైప్ రైటింగ్ హైయ్యర్‌లో ఉత్తీర్ణత మరియు కంప్యూటర్ పరిజ్ఞానము యం.యస్. ఆఫీస్ కల్గి ఉండాలి. |
| 3 | అసిస్టెంట్ లైబ్రరియన్ గ్రేడ్-3 | 1 | -- | 1 (జ) | -- | ఇంటర్ లేదా తత్సామానమైన పరీక్షలో ఉత్తీర్ణత మరియు లైబ్రేరియన్ సైన్స్‌లో సర్టిఫికేట్ కోర్స్. (సి.యల్.ఐ.యస్.సి.) |
| 4 | ఫార్మసిస్ట్ గ్రేడ్-2 | 1 | 1 (జ) | -- | -- | ఇంటర్‌మీడియెట్ మరియు రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన బి/డి-ఫార్మసి ఉత్తీర్ణత కల్గి ఉండాలి. |
| 5 | లోయర్ డివిజన్ క్లర్క్(యల్.డి.సి.) | 1 | 1 (స్త్రీ) | -- | -- | ఇంటర్‌మీడియెట్ లేదా తత్సామానమైన పరీక్షలో ఉత్తీర్ణత కల్గి ఉండాలి. |
| | **మొత్తము** | **7** | **5** | **2** | **--** | |

**నోట్:అంధులు మరియు బధిరులు వారికొరకై నడుపబడుచున్న ప్రత్యేక పాఠశాలలో చదివినట్లైతే వారియొక్క తల్లిదండ్రుల నివాస ప్రాంతాన్ని వారి స్థానిక ప్రాంతంగా గుర్తిస్తారు.**

ఎ (2):

| క్రమ సంఖ్య | ఉద్యోగము పేరు | ఖాళీల సంఖ్య | కేటగిరి | | | అర్హతలు |
|---|---|---|---|---|---|---|
| | | | అంధులు | బధిరులు | శారీరక వికలాంగులు | |
| 1 | జూనియర్ స్టెనో | 1 | 1 (స్త్రీ) | -- | -- | ఏదేని గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయము నుండి డిగ్రీ ఉత్తీర్ణత, కంప్యూటర్ పరిజ్ఞానము యం.యస్. ఆఫీస్ మరియు షార్ట్ హ్యాండ్ లోయర్ ఉత్తీర్ణత కల్గి ఉండాలి. |
| 2 | కామాటి | 1 | 1 (స్త్రీ) యస్.టి. | -- | -- | చదవడం మరియు వ్రాయడం వచ్చి ఉండాలి |
| | **మొత్తము** | **2** | **2** | **--** | **--** | |

**ఈ పైన చూపిన ఖాళీలు G.O.Ms.No.6 Women Development Child Welfare (Estt.) Department, తేది: 12-04-2016 ఉత్తర్వుల మేరకు ఒక వేళ అంధ మహిళ అభ్యర్థులు లభ్యము కాని పక్షములో అంధ మహిళలకు కేటాయించిన పోస్టులను అంధ పురుషులచే భర్తీ చేయబడును:**

**నోట్: క్రమ సంఖ్య (2) నందు తెలుపబడిన అంధ వికలాంగులకు సూచించిన ఉద్యోగమునకు ఆదిలాబాద్ జిల్లాలోని నోటిఫైడ్ ఏజెన్సీ మండలాలకు చెందిన యస్.టి. అభ్యర్థులు మాత్రమే అర్హులు. దరఖాస్తు ఫారముతో ఏజెన్సీ ఏరియా ధృవీకరణ పత్రము తప్పక జతచేయవెను లేని యెడల దరఖాస్తును తిరస్కరించబడును.**

**గ్రూప్-IV రిక్రూట్‌మెంట్ విధానము:** G.O.Ms.No.133, 135 GA (SER-B) Dept. తేది: 12-05-2014 ప్రకారము డిగ్రీలోని మార్కుల మెరిట్ ప్రకారము మరియు సర్విస్ కమీషన్/డి.యస్.సి. చే నిర్వహించబడు ఆఫీస్ అటోమేషన్ మరియు కంప్యూటర్ వినియెగము పై పరీక్ష నిర్వహించబడును. ఆయా పరీక్షలలో ఉత్తీర్ణులైన వారిని మెరిట్ ప్రకారము జూనియర్ అసిస్టెంట్/టైపిస్ట్/జూనియర్ స్టెనో నియామకాలు జరుగుతాయి. G.O.Ms.No.74, GA (SER-A) Dept. తేది: 14-02-2007 ప్రకారము వివిధ వైకల్యాలతో వికలాంగులైనవారి కోసం గ్రూప్-IV సర్వీసులలో బ్యాక్‌లాగ్ ఖాళీలను భర్తీ చేయడానికి DSC చే అనుసరించబడే రిక్రూట్‌మెంట్ ప్రక్రియ విధానంలో వ్రాత పరీక్షలు మరియు మౌఖిక ఇంటర్వ్యూలు రద్దు చేయబడినాయి.

**గ్రూప్-IV కాని ఉద్యోగ ఖాళీల వివరాలు.**

| క్రమ సంఖ్య | ఉద్యోగము పేరు | ఖాళీల సంఖ్య | కేటగిరి | | | అర్హతలు |
|---|---|---|---|---|---|---|
| | | | అంధులు | బధిరులు | శారీరక వికలాంగులు | |
| 1 | ఆఫీస్ సబార్డినేట్ | 7 | 3 (స్త్రీ)& 1 (జ) | 2 (జ) | 1 (జ) | ఏడవ తరగతి ఉత్తీర్ణత |
| 2 | మెసెంజర్ | 1 | -- | -- | 1 (జ) | ఏడవ తరగతి ఉత్తీర్ణత |
| 3 | నైట్ వాచ్‌మెన్ | 1 | 1 (స్త్రీ) | -- | -- | ఐదవ తరగతి ఉత్తీర్ణత |
| 4 | స్వీపర్ | 1 | 1 (స్త్రీ) | -- | -- | చదవడం మరియు వ్రాయడం వచ్చి ఉండాలి |
| | **మొత్తము** | **10** | **6** | **2** | **2** | |

**గ్రూప్-IV కాని ఉద్యోగాల రిక్రూట్‌మెంట్ విధానము:** సంబంధిత ఉద్యోగమునకు ఉద్దేశింపబడిన విద్యార్హతలో పొందిన మార్కులు, అంగవైకల్య శాతం మరియు వయస్సు ప్రాతిపదికన అభ్యర్థుల ఎంపిక జరుపబడును. ఆపై చదివిన విద్యార్హత ధృవపత్రాలు కూడ జతచేయవలెను.

http://adilabad.telangana.gov.in/ వెబ్‌సైట్ నందు దరఖాస్తు ఫారం మరియు నోటిఫికెషన్ వివరములు లభించును.

Sd/-

**(శ్రీమతి. సిక్తా పట్నాయక్, ఐ.ఏ.యస్.)**

**జిల్లా కలెక్టర్, ఆదిలాబాద్.**